[18th March 1953

House rent allowance for the municipal workers in Vijayavada.

* 62 Q.—Sri M. VEERABHADRAM : Will the Hon. the Minister for Local Administration be pleased to state whether it is a fact that Vijayavada Municipality made provision in its budget for 1953–54 for house rent allowance to its workers (sweepers, etc.) and asked the Government for sanction for the same; and if so, what was the decision of the Government?

The Hon. Sri N. SANKARA REDDI :—" The budget estimate of the Vijayavada Municipal Council for 1953–54 has not yet been received by Government."

Sri M. VEERABHADRAM :—" బడ్జెటులో మునిసిపల్ వర్కర్సుకు house rent allowance యిస్తామని చెప్పి గవర్నమెంటు అంగీకారానికి మునిసిపాలిటీవారు పంపారు. ఈ allowance ఇవ్వడమనేది ప్రభుత్వంవారు అంగీకరించి శాంక్షన్ చేస్తారా ? "

The Hon. Sri N. SANKARA REDDI :—" That will be considered after the Budget is received."

Sri K. GOVINDA RAO :—" ఈ ప్రశ్న చాలాసార్లు వచ్చింది. ఇప్పటికైనా రాష్ట్రము మొత్తము మీద మునిసిపల్ వర్కర్సు అందరికి house rent allowance యివ్వడమనేది అంగీకరించి ప్రభుత్వం G. O. pass చేస్తుందా ? "

The Hon. Sri N. SANKARA REDDI :—" The question is under consideration."

Sri T. POTHA RAJU :—" మంత్రిగారు బెజవాడ వచ్చినప్పుడు మునిసిపల్ వర్కర్సుకు house rent allowance ను శాంక్షను చేయడమనేది అంగీకరించమని ఒక memorandum న్ను మునిసిపల్ కౌన్సిలు తరఫునగూడ ఒక మెమొరాండమున్నూ మంత్రిగారికి యివ్వడము జరిగిందా ? "

The Hon. Sri N. SANKARA REDDI :—" Such a demand is made everywhere. The question is under consideration."

Sri K. RANGA RAO :—" నర్సారావుపేటలో ఇదే సమస్య వచ్చినప్పుడు మునిసిపల్ వర్కర్సు మంత్రిగారికి ఒక మెమొరాండం యివ్వటం, మునిసిపల్ బడ్జెటులో యీ house rent allowance కు కావలసిన మొత్తము allot చేసి ఉన్నప్పటికి, యింతవరకు యీ allowance మునిసిపల్ వర్కర్సుకు యివ్వక పోవటానికి కారణమేమో తెలియడంలేదు. ఈ సమస్య పరిష్కరించటానికి యింకా ఎంత కాలము పడుతుందో ప్రభుత్వంవారు సెలవిస్తారా ? "

The Hon. Sri N. SANKARA REDDI :—" I have already said that the Budget of the Vijayavada Municipality has not yet been received."

Sri G. LATCHANNA :—" Are not employees in declared City areas entitled to house-rent allowance? "

The Hon. Sri N. SANKARA REDDI :—" At present, many of the employees are engaged on daily wage basis. So, the whole question is under consideration, as I have already said."

18th March 1953]

SRI PILLALAMARRI VENKATESWARLU :—" బెజవాడ మునిసిపాలిటీవారు వారియొక్క బడ్జెటులో మునిసిపల్ వర్కర్సుకు house rent allowance యివ్వాలనేది ప్యాసుచేశారు. ఈ విషయం మంత్రిగారికి తెలుసునా ?"

THE HON. SRI N. SANKARĀ REDDI :—" I do not know that. The Budget is not in my hands and it has not been considered yet by us."

SRI L. C. PAIS :—" May I ask whether in the case of municipalities which can afford this extra expenditure, the Government would be pleased to give discretion to them to pay or not?"

THE HON. SRI N. SANKARA REDDI :—" It has to be properly examined which municipalities have got the capacity to pay."

SRI M. NARAYANASWAMI :—" ఆర్యా, లక్షలాదిగా సంపాదించేటటువంటి మంత్రులు జీతాలుగాని, అలవెన్సులుగాని త్వరలో తెప్పించుకుంటూ ఉంటే, నెలకు పది రూపాయలు, పదిహేను రూపాయలు వచ్చేటటువంటి పేదవాళ్లయిన మునిసిపల్ వర్కర్సుకు యీ house rent allowance యివ్వటానికి గవర్నమెంటు ఆలస్యము చేయుటకు కారణమేమి ?"

THE HON. SRI N. SANKARA REDDI :—" It is going to cost some thousands of rupees every month for every municipality. It has to be examined because the municipalities have not yet provided even some of the requisite amenities to the people in the municipal areas."

SRI M. VEERABHADRAM :—" మునిసిపల్ కౌన్సిల్సు house rent allowance వారి వర్కర్సుకు యిస్తామని అంటూంటె గవర్నమెంటు ఆ ప్రపోజలును అంగీకరించక తిరస్కరించడంలో 'అమ్మ పెట్టనూ పెట్టదు, అడుక్కొని తిననూ తిననివ్వదు,' అనే policy ని అవలంభిస్తున్నదా అండి ?"

THE HON. SRI N. SANKARA REDDI :—" I have already said that the Government are considering the question as to which municipalities have got the necessary funds for this purpose."

SRI C. V. K. RAO :—" మంత్రిగారు మునిసిపల్ వర్కర్సుకు house rent allowance యిచ్చే విషయములో ఆయా మునిసిపాలిటీల ఆర్థిక స్థోమతగురించి ఆలోచిస్తున్నామని చెప్పారు. వారి సమాధానాల అంతరార్థం ఈ allowance ఇవ్వ దలచలేదన్నట్లుగా ఉన్నది. ఇందుకు మంత్రిగారు ఏమి జవాబిస్తారు ?"

THE HON. SRI N. SANKARA REDDI :—" When I am saying that it is under consideration, I do not know why the Member presumes like that."

SRI P. SYAMASUNDARA RAO :—" స్థానిక శాఖామాత్యులు శ్రీ శంకర రెడ్డిగారు పర్యటనకు వచ్చినప్పుడు మునిసిపల్ వర్కర్సుకు యింటి అద్దెలు, యివ్వడమును గురించి మెమొరాండములు సమర్పించడం జరిగింది. ఈ విషయంలో ఆలోచిస్తానని మంత్రిగారు చెప్పారు. దానినిగురించి యింతవరకూ ఏమి చర్య తీసుకున్నారో మంత్రిగారు చెప్పగలరా ?" 8-50 a.m.

THE HON. SRI N. SANKARA REDDI :—" A separate question may be put."